epaper.republichindustan.in

RNI REG.NO. TELTEL/2021/83468

R. REPUBLIC HINDUSTAN

# రిపబ్లిక్ హిందుస్థాన్

తెలుగు దినపత్రిక

సంపుటి : 5 సంచిక : 349 వెల : 5/-

శనివారం | 14.12.2024 | ఆదిలాబాద్ | నిజామాబాద్ | వరంగల్ | మంచిర్యాల | ఆసిఫాబాద్ | నిర్మల్ | మహబూబాబాద్ హైదరాబాద్ www.republichindustan.in

COMBO OFFER
Two Websites at Just ₹9900/-
• Responsive website
• CMS E-PAPER + MAIN WEBSITE
• AI AUTOMATIC CONTENT WRITER (NEWS + OTHERS CONTENT)
• EARN MONEY WITH GOOGLE ADSENSE
at Just ₹9900/-
8985614333
Powered by: WEB39.IN

# క్యాబినెట్ విస్తరణపై నో క్లారిటీ...!

- కేబినెట్ విస్తరణకు అడగడుగునా అడ్డంకులు..
- సీఎం రేవంత్ రెడ్డి నుంచి అధిష్టానం వరకు విన్నపాలు చేసుకుంటున్నారు..
- .ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా విస్తరణ మాత్రం జరగడం లేదు...
- క్యాబినెట్ విస్తరణ ఊరిస్తూనే ఉంది.
- ఈ నిశబ్ధ వాతావరణంతో కొండంత ఆశ పెట్టుకున్న ఆశావహుల గుండెలు గుభేల్మంటున్నాయి.
- మంత్రివర్గంలో చోటు కోసం చాలా మంది ఆశావహులు కొండంత ఆశ పెట్టుకున్నారు.



రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్:

కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తయ్యింది. అప్పటి నుంచి బుగ్గ కారు కోసం కొందరు నేతలు కంట్లో వత్తులేసుకుని ఎదురు చూస్తున్నారు. రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లడం ఏదో శుభవార్త తెస్తారని ఎదురుచూడడం.. ఢిల్లీ నుంచి వచ్చి విస్తవరణపై పెదవి విప్పకపోవడంతో డీలా పడిపోవడం సర్వ సాధారణమైపోయింది. ఈ నిశబ్ధ వాతావరణంతో కొండంత ఆశ పెట్టుకున్న ఆశావహుల గుండెలు గుభేల్మంటున్నాయి. అసలు విస్తరణ ఉంటుందా? ఉంటే ఎప్పుడు ఉంటుంది? అంటూ గుర్రుగా ఉన్నారట ఎమ్మెల్యేలుగతేడాది డిసెంబర్ 7న సీఎంగా అధికార పగ్గాలు చేపట్టిన రేవంత్ రెడ్డి.. తనతో పాటు 11 మందితో ప్రమాణ స్వీకారం చేశారు. అప్పటి నుంచి

**క్యాబినెట్ విస్తరణపై నో క్లారిటీ!**

క్యాబినెట్ విస్తరణ ఊరిస్తూనే ఉంది. నెలలు గడుస్తున్నా విస్తరణ మాత్రం జరగడం లేదు. ప్రస్తుతం రేవంత్ క్యాబినెట్లో అదనంగా మరో ఆరుగురికి చోటు దక్కే అవకాశం ఉంది. ఈ ఆరు స్థానాల కోసం.. పదుల సార్లు.. అధిష్టానంతో చర్చోప చర్చలు..

-మొదటిపేజీ తరువాయి 3 లో




## పల్లెపోరుకు కసరత్తు

రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్ :

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు అధికారులు కసరత్తు ముమ్మరం చేశారు. ఇప్పటికే ఓటరు జాబితాలను కొలిక్కి తెచ్చి బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు.

## గుకేశ్‌కు రూ.5 కోట్ల నజరానా ప్రకటించిన స్టాలిన్



**రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్ : ఫిడే పర్‌పంచ చెస్ చాంపియన్‌షిప్ టైటిల్ గెలిచిన దొమమ్‌రాజు గుకేశ్‌కు రూ.5 కోట్లు క్యాష్ ప్రైజ్ ఇవవ్‌నునన్‌ట్లు తమిళనాడు సీఎం స్టాలిన్ పర్‌కటించారు. సింగపూర్‌లో జరిగిన వరల్డ్ చెస్ టోర్నీలో గుకేశ్ విశవ్‌విజేతగా నిలిచిన విషయం తెలిసిందే. గుకేశ్‌తో ఫోన్‌లో మాట్లాడిన సీఎం ఆయనను మెచ్చుకున్నారు. 'తమిళనాడు మిమ్మల్ని చూసి గర్విస్తోంది. చెన్నై ప్రపంచ చెస్ క్యాపిటల్‌గా తన స్థానం నిలబెట్టుకుంది' అని స్టాలిన్ అన్నారు.**

## బీసీ' నివేదికపై ప్రత్యేక కమిషన్ కసరత్తు..!!

- **జిల్లాల పర్యటనలు, భేటీలు ఇప్పటికే పూర్తి వివరాలతో ప్రాథమిక నివేదిక సిద్ధం**
- **కులగణన వివరాలు సేకరించాక ఎంతమేర రిజర్వేషన్ ఇవ్వాలో సూచించే అవకాశం ప్రభుత్వానికి రెండు దఫాలుగా నివేదిక!**




రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్, డిసెంబరు 13 : స్థానిక సంస్థల్లో బీసీలకు ఎంత శాతం రిజర్వేషన్లను ఖరారు చేయాలన్న అంశంపై నియామకమైన ప్రత్యేక(డెడికేటెడ్) కమిషన్

2 లో

## జొమాటోకు షాక్.. రూ. 803 కోట్ల జీఎస్టీ కట్టాలని నోటీసులు




**రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్ : ఫుడ్ డెలివరీ సంస్థ జొమాటోకు మరోసారి జీఎస్టీ నోటీసులు జారీ చేసింది. జీఎస్టీకి సంబంధించిన బకాయిలు చెల్లించాల్సి ఉందంటూ పేర్కొనింది. మొత్తం రూ.803.4 కోట్ల జీఎస్టీ కట్టాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపింది. 2019 - 2022 మధ్య కాలంలో డెలివరీ ఛార్జీలపై జీఎస్టీ బకాయిలు రూ.401.70 కోట్లుగా పేర్కొనింది. దీనికి వడ్డీ, పెనాల్టీ కింద మరో రూ.401.70కోట్లు చెల్లించాలని ఆదేశించింది.**

## లాజిక్ ప్రకారం... ముందు సీఎం రేవంత్ రెడ్డిని అరెస్టు చేయాలి: మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్: డిసెంబర్ 13 హీరో అల్లు అర్జున్ ను అరెస్ట్ చేయడంపై బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పందించి,

## వసతి గృహాల్లో నాణ్యతతో కూడిన భోజనాన్ని అందించాలి

**— జిల్లా పాలనాధికారి రాజర్షి షా**



Ripablik hindusthan బోథ్ మండలం లోని గిరిజన ఆశ్రమ పాఠశాలను జిల్లా పాలనాధికారి రాజర్షి షా ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా వంటగదిని, విద్యార్థుల కొరకు వండిన వంటలను, విద్యార్థులకు అందించే బియ్యాన్ని , సరుకులను పరిశీలించారు. సరుకులు పాడవకుండా జాగ్రత్తగా భద్రపరచాలని, బియ్యం ఏ రోజుకారోజు సరిపడినంత తీసుకొని వాడుకోవాలని, బియ్యం కింద పడేసి వేస్ట్ చేయొద్దని తెలిపారు.

వంట కోసం, తాగునీటి కొరకు నీరు వాడుతున్నారో అడిగి తెలుసుకొని ఆర్ ఓ ప్లాంట్ ను పరిశీలించారు. వంట చేసేటప్పుడు , విద్యార్థులకు భోజనం వడ్డించే క్రమంలో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, అలాగే చేతులకు గ్లౌస్, నెత్తికి టోపీ పెట్టుకోవాలని సిబ్బందికి సూచించారు. వసతి గృహాలకు సరఫరా చేస్తున్న బియ్యం, ఇతర సరుకులు, కూరగాయలు బాగా లేనట్లయితే తిరిగి పంపించి నాణ్యతా గల వస్తువులు సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని, విద్యార్థినీలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మౌలిక సదుపాయాలు కల్పిస్తూ అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని

## విజన్ డాక్యుమెంట్ ఆవిష్కరణ ఒక చరిత్ర: సీఎం చంద్రబాబు



**అమరావతి, రిపబ్లిక్ హిందుస్థాన్ :** స్వర్ణాంధ్ర విజన్ 2047 డాక్యుమెంట్ విడుదల ఒక చరిత్ర అని సీఎం చంద్రబాబు అన్నారు. విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ.. ప్రపంచంలోనే తెలుగువారిని మొదటి స్థానంలో నిలబెట్టడానికి ఈ రోజు బీజం పడిందన్నారు. ప్రజల తలరాతలను భావితరాల భవిష్యత్తును ఈ డాక్యుమెంట్ మార్చబోతుందని పేర్కొన్నారు. 1999లోనే 2020 విజన్‌ను రూపొందించాలని గుర్తు చేశారు. 18 లక్షల కుటుంబాలు ఈ విజన్ గురించి తమ అభిప్రాయాలను తెలియజేశారని పేర్కొన్నారు

## 'చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదు'.. అల్లు అర్జున్ అరెస్ట్‌పై హరీశ్ రావు..!!

**రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్ :**

**అల్లు అర్జున్ అరెస్టు పై పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు స్పందిస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు. తాజాగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు అల్లు అర్జున్ అరెస్ట్ పై స్పందించారు. 'జాతీయ అవార్డు విజేత అల్లు అర్జున్ అరెస్టును మేం తీవ్రంగా ఖండిస్తున్నాం. అసలు బెన్ఫిట్ షోలకు అనుమతి ఇచ్చింది ఎవరు? ముందస్తు**



**జాగ్రత్తలు తీసుకోకుండా ప్రదర్శించింది ఎవరు? కోసం వెళ్లి తొక్కిసలాట జరిగి రేవతి అనే మహిళ ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరం. దీనికి అసలు**

4 లో

మొదటి పేజి తరువాయి భాగం



అనంతరం ఈ రోజు మధ్యహ్నాం భోజనం లో వండిన వంటలు మెనూ ప్రకారం చేశారా లేదా పరిశీలించి, మెనూ మారిందని విద్యార్థులకు రాగిజావా, కోడిగుడ్లు, చికెన్ కర్రీ, బటర్ మిల్క్ అందించడం జరుగుతుందని, ఆహార భద్రత కమిటి ప్రతీ రోజూ పర్యవేక్షించాలని ఆన్నారు.

రేపటి డైట్ చార్జీల పెంపు ప్రారంభోత్సవం లో ప్రజాప్రతినిధులు, తల్లిదండ్రులు ఆహ్వానించాలని వారు విద్యార్థులతో కలిసి భోజనం చేస్తారని తెలిపారు.

కలెక్టర్ వంట ఆర్డీఓ వినోద్ కుమార్, తహసీల్దార్ సుభాష్ చందర్, ప్రత్యేకాధికారి మహ్మద్ వహీద్, హెడ్మాస్టర్ శంకర్, వార్డెన్ ప్రియ, ఉపాద్యాయులు, తదితరులు ఉన్నారు.

అధికారులకు సూచించారు.

ఈ సందర్భంగా విద్యార్థులను టీచర్స్ రోజూ వస్తున్నారా? పాఠాలు అర్థమయ్యేలా చెబుతున్నారా ? ఇప్పటి వరకు ఎన్ని ఛాప్టర్లు అయ్యాయి? భోజనం సౌకర్యం, ఇతర మౌలిక సదుపాయాల విషయాలను అడిగి తెలుసుకున్నారు.
విద్యార్థుల్లో అభ్యాస సామర్థ్యాలను పెంపొందించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.

మొదటి పేజి తరువాయి భాగం

## బీసీ' నివేదికపై ప్రత్యేక కమిషన్ కసరత్తు..!!

నివేదికను సిద్ధం చేస్తోంది. ఇప్పటివరకు కమిషన్ దృష్టికి వచ్చిన అంశాలు, జిల్లాల పర్యటనలో సేకరించిన వివరాలన్నింటినీ క్రోడీకరించి... ప్రాథమికంగా ఒక నివేదిక సిద్ధం చేస్తోంది. అనంతరం కులగణన వివరాలను కూడా కమిషన్ సేకరించనుంది. అన్ని వివరాలను క్రోడీకరించి.. ఈ నెలాఖరులోగా ప్రభుత్వానికి నివేదిక సమర్పించేందుకు కసరత్తు చేస్తోంది. తెలంగాణలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కేటాయించాల్సిన రిజర్వేషన్లను ఖరారు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత నెలలో ప్రత్యేక కమిషన్‌ను నియమించిన విషయం తెలిసిందే. కమిషన్ ఏర్పాటైన వెంటనే.. రంగంలోకి దిగడంతోపాటు జిల్లాల వారీగా సమావేశాలు నిర్వహించింది. మేధావులు, ప్రజాసంఘాలు, కుల సంఘాల నుంచి విజ్ఞప్తులను సేకరించింది. దాదాపు నెల రోజుల్లోనే వివిధ వర్గాల తో సమావేశమైంది. ఆయా సమావేశాల్లో వచ్చిన వివరాల ఆధారంగా ఇప్పుడు ప్రభుత్వానికి అందించే నివేదిక రూపకల్పనలో నిమగ్నమైంది.

### గ్రామాలు, మండలాల వారీగా రిజర్వేషన్లు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్లపై ప్రత్యేక కమిషన్ క్షుణ్ణంగా పరిశీలన చేస్తోంది. ఆ మేరకే వివరాలనూ సేకరించింది. అయితే బీసీలకు 42శాతం రిజర్వేషన్లను కేటాయించాలంటూ అటు ప్రభుత్వానికి, ఇటు కమిషన్‌కు వినతులు వచ్చాయి. అయితే, వివిధ కేసుల్లో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు మేరకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు 50శాతం కంటే పెరగకూడదు. ఈ నేపథ్యంలో బీసీలకు రిజర్వేషన్లను ఏ విధంగా కేటాయించాలన్న అంశంపై కమిషన్ లోతుగా అధ్యయనం చేసింది. ఈ మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఒకే తరహా రిజర్వేషన్ కాకుండా.. ఆ గ్రామం లేదా జిల్లాలో జనాభాను బట్టి ఆయా పదవులకు రిజర్వేషన్ కేటాయించాలనే నిర్ణయానికి వచ్చినట్లు తెలిసింది. ఇందులో భాగంగా గ్రామాల్లో వార్డు సభ్యులు, సర్పంచ్‌లకు ఎంత మేర రిజర్వేషన్ కేటాయించాలి? సంబంధిత వార్డులో ఎంత మంది బీసీలు ఉన్నారు? ఒక వేళ బీసీలకు సర్పంచ్ పదవి ఇవ్వాలంటే గ్రామంలో ఎంతమంది బీసీలు ఉన్నారు? అనే అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని నిర్ణయించింది. మండల స్థాయిలో ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ సభ్యులు, జడ్పీ చైర్మన్ పదవులకు కూడా బీసీ జనాభా వాటా ప్రకారం పోటీ చేసేందుకు అవకాశం కల్పించేలా నివేదికను సిద్ధం చేస్తున్నట్టు తెలిసింది.

### రిపోర్టు రెండు దఫాల్లో..

రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టిన ప్రత్యేక కమిషన్,, రెండు దఫాల్లో ప్రభుత్వానికి నివేదికలు సమర్పించనున్నట్టు తెలిసింది. మొదటి దఫాలో గ్రామీణ ప్రాంతాలు, రెండో దఫాలో పట్టణ, మునిసిపాలిటీల వారీగా రిపోర్టులను ప్రభుత్వానికి ఇవ్వనుంది. ఇప్పటికే గ్రామాల్లో సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయి ఏడాది అయింది. పైగా సర్పంచ్‌లు లేకపోవడంతో కేంద్రం నుంచి రావాల్సిన వివిధ గ్రాంట్లు, నిధులు కూడా నిలిచిపోయాయి. ఈ నేపథ్యంలో మొదట గ్రామీణ ప్రాంతాల్లో వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పీటీసీ, జడ్పీ చైర్మన్ పదవులకు సంబంధించిన రిజర్వేషన్లపై కమిషన్ దృష్టి సారించింది. ఇందుకు సంబంధించి గ్రామీణ ప్రాంతాల్లోని బీసీ రిజర్వేషన్లను సూచిస్తూ ప్రభుత్వానికి నివేదికను సమర్పించనుంది. ఏయే ప్రాంతాల్లో బహిరంగ విచారణ చేపట్టాలి.. అనంతరం రిజర్వేషన్ల ఖరారుకు ఎంత సమయం పడుతుంది.. వంటి అన్ని అంశాలపైనా చర్చలు జరుపుతోంది.

మొదటి పేజి తరువాయి భాగం

## పల్లెపోరుకు కసరత్తు

ఎన్నికల సిబ్బందికి ప్రవర్తనా నియమావళి పుస్తకాలు, విధులు నిర్వర్తించే అధికారులకు శిక్షణకు సంబంధించిన పుస్తకాలు జిల్లా పంచాయతీ కార్యాలయానికి చేరకున్నాయి.

### 200 మంది ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం..

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలు విడతల వారీగా జరగనున్నాయి. ప్రతి వార్డుకు ఒక పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో 1,200 మంది ఓటర్లకు ఒక కేంద్రం ఉండగా.. అదే పంచాయతీ ఎన్నికల్లో 200 మంది ఓటర్లకే ఒక కేంద్రాన్ని ఏర్పాటు చేయనున్నారు. జిల్లాలో 2,544 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయనుండగా.. 200 ఓటర్లలోపు కేంద్రాలు 1,888, 201 నుంచి 400 ఓటర్ల వరకు 585, 401 నుంచి 600 ఓటర్ల వరకు 71 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. ఎక్కడెక్కడ పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాలనే విషయంపై జిల్లాలోని పంచాయతీ అధికారులు ఇది వరకే ఒక నిర్ణయానికి వచ్చి వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. గ్రామాల్లో పాఠశాలలు, ప్రభుత్వ భవనాల్లో కేంద్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించి పరిశీలించారు. వచ్చిన అభ్యంతరాలను సైతం పరిశీలిస్తూ ముందుకు సాగుతున్నారు. పోలింగ్ కేంద్రాలను ఈ నెల 17న ఫైనల్ చేయనున్నారు.

తుది ఓటరు జాబితా సిద్ధం

రిజర్వేషన్లపై ఉత్కంఠ

పోలింగ్ కేంద్రాల పరిశీలనలో అధికారులు

# సినీ హీరో అల్లు అర్జున్ కు మధ్యంతర బెయిల్!

రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్ డిసెంబర్ 13 :



అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది హైకోర్టు. ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అరెస్ట్ కలకలం రేపు తోంది. సంధ్య థియేటర్ లో జరిగిన ఘటన నేపథ్యంలో అల్లు అర్జున్ పై పోలీసులు కేసు నమోదు చేశారు.

కాగా ఈ రోజు అల్లు అర్జున్ ను పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా నాంపల్లి కోర్టు అల్లు అర్జున్ కు రిమాండ్ విధించింది. హైకోర్టులో కూడా అల్లు అర్జున్ క్వాష్ పిటీషన్ క్యాన్సిల్ చేసింది. దాంతో అల్లు అర్జున్ ను చంచల్ గూడ జైలుకు తరలించారు. పోలీసులు.

కాగా ఇప్పుడు హైకోర్టు అల్లు అర్జున్‌కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది.

సంధ్య థియేటర్ తొక్కిస లాటలో ఏ 11గా అల్లు అర్జున్ ను చేర్చారు పోలీసులు. ఈరోజు అల్లు అర్జున్ ను అరెస్ట్ చేశారు పోలీసులు. నాంపల్లి కోర్టు అల్లు అర్జున్ కు రిమాండ్ విధించింది. హైకోర్టు కూడా అల్లు అర్జున్ వేసిన క్వాష్ పిటీషన్ ను క్యాన్సిల్ చేసింది. దాంతో అల్లు అర్జున్ ను చంచల్ గూడ జైలుకు తరలించారు. కాగా చివరి నిమిషంలో అల్లు అర్జున్ కు మధ్యంతర బెయిల్ మంజూరు చేసింది కోర్టు. వెంటనే విడుదల చేయాలని కోర్టు ఆదేశిం చింది. దాంతో అల్లు అర్జున్ బయటకు రానున్నాడు.

## ప్రభుత్వం, మీడియాపై హీరో నాని ఫైర్



రిపబ్లిక్ హిందుస్థాన్ , హైదరాబాద్ డిసెంబర్ 13 :

అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేయడంపై హీరో నాని ట్విటటర్ ద్వారా స్పందించారు. "సినిమా వ్యక్తులకు సంబంధించిన ఏ విషయంలోనైనా ప్రభుత్వ అధికారులు, మీడియా చూపించే ఉత్సాహం.. సాధారణ పౌరుల విషయంలో కూడా చూపాలని కోరుకుంటున్నా. సంధ్య థియేటర్ ఘటన దురదృష్టకరం. ఈ విపత్తు నుండి మనం ఎన్నో పాఠాలు నేర్చుకోవాలి. ఇకపై ఎన్నో జాగ్రత్తలు పాటించి భవిష్యత్తులో ఇలాంటి జరగకుండా చర్యలు తీసుకోవాలి." అని నాని ఫైర్ అయ్యారు.

మొదటి పేజి తరువాయి భాగం



విమర్శలు గుప్పించారు.


జాతీయ అవార్డు విజేత అల్లు అర్జున్ అరెస్ట్ పాల కుల అభద్రతకు పరాకాష్ట అని చెప్పారు. తొక్కిసలాట బాధితుల పట్ల తనకు పూర్తిగా సానుభూతి ఉందని...
కానీ ఆ ఘటనలో వాస్తవంగా విఫలమయిం ది, ఎవరని ప్రశ్నించారు.
అల్లు అర్జున్ కు నేరుగా ఎలాంటి సంబంధం లేని కేసులో... ఆయనను ఒక సాధారణ నేరస్తుడిగా చూడటం సరికాదని అన్నా రు. గౌరవం, గౌరవప్రదమైన ప్రవర్తనకు ఎప్పుడూ స్థానం ఉంటుందని కేటీఆర్ చెప్పారు.
ప్రభుత్వం వ్యవహరించిన తీరును తీవ్రంగా ఖండిస్తు న్నానని చెప్పారు. ఇదే లాజిక్ తో వెళ్తే... హైడ్రా సృష్టించిన భయాందోళనల కారణంగా హైదరాబాద్ లో ఇద్దరు అమాయకులు చనిపోయారని... దీనికి కారణమైన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేయాలని, మాజీ మంత్రి కేటీఆర్ పిట్ట గూట్లో రాసుకొచ్చారు.

మొదటి పేజి తరువాయి భాగం

## 'చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదు'.. అల్లు అరున్ అరెస్ట్‌పై హరీశ్ రావు..!!

కారకులు, రాష్ట్ర పాలకులే. చర్యలు తీసుకోవలసింది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం పైనే. రేవంత్ రెడ్డి బ్రదర్స్ వేధింపుల వల్లే చనిపోతున్నా అని సూసైడ్ లెటర్ రాసి సిఎం సొంత గ్రామం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయి రెడ్డి ఆత్మహత్య చేసుకుంటే రేవంత్ బ్రదర్స్ ని ఎందుకు అరెస్టులు చేయరు? రేషన్ కార్డు నిబంధనల వల్లే, రుణమాఫీ కాక ఆత్మహత్య చేసుకుంటున్నా అని సూసైడ్ లెటర్ రాసి మేడ్చల్ వ్యవసాయ కార్యాలయం వద్ద సురేందర్ రెడ్డి అనే రైతు ఆత్మహత్య చేసుకుంటే కారకుడైన రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్టు చేయరు? అరెస్టు చేయాల్సి వస్తే ముందు రేవంత్ రెడ్డి సోదరులను అరెస్టు చేయాలి. ఏడాది పాలనలో రైతులను బలిగొన్నందుకు ఎవరిని అరెస్టు చేయాలి? ఫుడ్ పాయిజన్లతో 49 మంది విద్యార్థులు చనిపోయారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి? ఫార్మా సిటీ పేరుతో లగచర్ల గిరిజన బతుకులను ఛిద్రం చేశారు. దీనికి ఎవరిని అరెస్టు చేయాలి? చట్టం అల్లు అర్జున్ విషయంలోనే కాదు ఎనుముల రేవంత్ రెడ్డి అండ్ బ్రదర్స్ విషయంలోనూ స్పందించాలి. చట్టం ఎవ్వరికీ చుట్టం కాకూడదు' అని హరీశ రావు ట్వీట్ చేశారు.

ఇక బీఆర్ఎస్ మరో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అల్లు అర్జున్ అరెస్టు న తీవ్రంగా ఖండించారు. 'అల్లు అర్జున్ ఫ్యాన్ ఇండియా స్టార్.. ఆయన్ను బెడ్ రూమ్ వరకు వెళ్లి అరెస్ట్ చేయడం కరెక్ట్ కాదు. అల్లు అర్జున్ అరెస్టు చేయాల్సిన అవసరం ఏముంది. పుష్ప2 విడుదల రోజు క్రౌడ్ విపరీతంగా ఉంటుందని ప్రభుత్వానికి తెలియదా? రేవంత్ రెడ్డి చేసే ఇలాంటి పనులు తెలంగాణ రాష్ట్రానికే చెడ్డ పేరు తెస్తున్నాయి. అల్లు అర్జున్ అరెస్టు చేసిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నాం' అని చెప్పుకొచ్చారు.



## చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి



రిపబ్లిక్ హిందుస్థాన్ , నస్పూర్: క్రీడలు మానవ జీవితంలో కీలకపాత్ర పోషిస్తాయని భవిష్యత్తుకు బంగారు బాటలు ఇస్తాయని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని కేంద్రీయ విద్యాలయంలో నిర్వహించిన వార్షిక క్రీడోత్సవాలకు ఆయన హాజరై ప్రారంభించారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. ప్రభుత్వం విద్య, ఉపాధి రంగాల్లో క్రీడా పోటీలో రిజర్వేషన్ కల్పిస్తుందన్నారు.

## మంత్రి సీతక్క బోథ్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్



**రిపబ్లిక్ హిందుస్థాన్ , బోథ్ : శుక్రవారం జిల్లా పాలనాధికారి రాజర్షి షా బోథ్ మండలం లో పర్యటించారు. ఈ సందర్భంగా రేపు శనివారం పంచాయితి రాజ్ , గ్రామీణాభివృద్ధి,మహిళా శిశుసంక్షేమశాఖ ఇంఛార్జి మంత్రి సీతక్క బోథ్ లో పలు కార్యక్రమాలకు ప్రారంభోత్సవాలు చేయనున్నందున జిల్లా పాలనాధికారి ఏర్పాట్లను పరిశీలించారు. మంత్రి సీతక్క నేరడిగొండ బాలికల ఆశ్రమ పాఠశాల లో మధ్యహ్నాం ఒంటిగంటకు డైట్ మెనూ ప్రారంభించి విద్యార్థులతో భోజనం చేస్తారని అన్నారు.**

**అనంతరం పరిచయగార్డెన్ లో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్ చెక్కులను లబ్దిదారులకు అందజేయడం జరుగుతుందని , అనంతరం 63 లక్షలతో నూతనంగా నిర్మించిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం ను ప్రారంభిస్తారని అన్నారు.**

**ఈ సందర్భంగా సంబంధిత అధికారులు ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలనీ, సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం లోపల, బయట పరిశుభ్రంగా ఉంచాలని, ఎలాంటి పొరపాట్లు దొర్లకుండా ముందస్తుగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.**

**ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్ కుమార్, తహసీల్దార్ సుభాష్ చందర్, తదితరులు పాల్గొన్నారు.**

## గిరిజన ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

- **పీవో ఉట్నూర్ ఐటిడిఏ వినతి పత్రం అందజేసిన టిటిఎఫ్**

**రిపబ్లిక్ హిందుస్థాన్ :** అదిలాబాద్ జిల్లా శాఖ గిరిజన సంక్షేమ శాఖలో పనిచేస్తున్న భాషా పండితులకు వీటిలను అప్గ్రేడ్ చేయాలి సి ఆర్ టి లను రెగ్యులర్ చేయాలి. సిఆర్టిల వేతనాలను వెంటనే విడుదల చేయాలి గిరిజన ప్రాంతంలో ఏజెన్సీ డివో పోస్టులను భర్తీ చేయాలి

ఏజెన్సీ ప్రాంతంలో ఏజెన్సీ డీఎస్సీని మరియు బ్యాక్లాగ్ పోస్టులను భర్తీ చేయాలి

TTF . సంఘానికి ప్రభుత్వం స్థలం కేటాయించాలి. సమగ్ర శిక్ష ఉద్యోగులకు క్రమబద్ధీకరించాలి ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన



కార్యదర్శి. రాథోడ్ గణేష్. ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు. రవీందర్ జాదవ్. జిల్లా బాధ్యులు మరియు మండల బాధ్యులు. రామారావు చవాన్. జాదవ్. పవన్ లాల్. రాథోడ్ దేవిదాస్. జాదవ్ .ఈశ్వర్. అడే విట్టల్. షేర్ సింగ్. అరే రవీందర్. రాథోడ్ వికాస్. తదితరులు పాల్గొన్నారు

మొదటి పేజి తరువాయి భాగం

## క్యాబినెట్ విస్తరణపై నో క్లారిటీ!

మంతనాలు జరిగాయి. ఏడాది పూర్తైనా అదే సాగదీత.. అదే ఊరడింపు.. సంక్రాంతికి అన్నారు. అంతలోనే ఉగాది తర్వాత చూద్దామన్నారు. ఇంతలోనే ఆషాఢ మాసం తెరపైకి వచ్చింది. అది పోగానే లోక్సభ ఎన్నికలు అడ్డొచ్చాయి. కొత్త పీసీసీ ప్రెసిడెంట్ ఎంపిక తర్వాత.. విస్తరణ పక్కా అంటూ ప్రచారం జరిగింది. చెప్పినట్లుగానే పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ నియామకం పూర్తి చేసింది. అడ్డంకులన్నీ తొలిగిపోయాయి. దసరా పండుగకు కొత్త మంత్రులు వస్తారని అధిష్టానం లీకులు ఇచ్చింది. కానీ ఆ లీకులకు అధిష్టానం పోకడలకు పొంతన లేదు. మొన్నటికి మొన్న దీపావళికి పక్కా అంటూ ఊరడించి ఊసురుమనిపించారు. అధిష్టానం

పెద్దలు. ఇంతలోనే మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు రాగానే మళ్లీ ఢిల్లీ పెద్దలు సైలెంట్ అయ్యారు. ఆ రెండు రాష్ట్రాల ఫలితాలు వచ్చాయి ప్రభుత్వాలు కొలువుదీరాయి. ఐనా క్యాబినెట్ విస్తరణపై నో క్లారిటీ. ఇక

మంత్రివర్గంలో చోటు కోసం చాలా మంది ఆశావహులు కొండంత ఆశ పెట్టుకున్నారు. అందులో మాజీ మంత్రులతో

పాటు సీనియర్ ఎమ్మెల్యేలు, జూనియర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఉన్నారు. ఎవరి లెవల్ లో వారు పైరవీలు చేసుకుంటూ వస్తున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నుంచి అధిష్టానం వరకు వీన్నపాలు చేసుకుంటున్నారు. దీంతో క్యాబినెట్ బెర్త్ కోసం పోటీ పడుతున్న వారి సంఖ్య భారీగానే ఉంది. మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి, మల్రెడ్డి రంగారెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, శ్రీహరి ముదిరాజ్, ఆదీ శ్రీనివాస్, వివేక్ వెంకట స్వామి, ప్రేమ్ సాగర్ రావు పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. వచ్చే నెల మరో 7 ఎమ్మెల్సీ స్థానాలు కాంగ్రెస్కు లభించే అవకాశం ఉంది. ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యే ఒకరిద్దరు నేతలకు కూడా మంత్రివర్గంలో పదివి ఆశిస్తున్నారు. ఈ జాబితాలో షబ్బీర్ అలీ, పహీం ఖురేషీ పేర్లు వినిపిస్తున్నాయి. కేబినెట్ బెర్త్ ఆరు ఖాళీ ఉంటే పోటీ

పడుతున్న నేతల సంఖ్య పదికి పైగా ఉంది. దీంతో మంత్రివర్గ విస్తరణకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేందుకు ఢిల్లీ పెద్దలకు బిగ్ టాస్క్ గా మారిందట. మంత్రి పదవులు ఆశిస్తున్న ఆశావహులు పెద్ద సంఖ్యలో ఉండటంతో అధిష్టానం ఎటూ తేల్చుకోలేక పోతోందని తెలుస్తోంది. దీనంతటికీ కారణం ఒక్కటే.. అనుకున్న శాఖలు రాకున్నా.. మంత్రి పదవి

దక్కకున్నా అసంతృప్తి జ్వాలలు రగిలే అవకాశముంది. అందుకే ఎప్పటికికప్పుడు వాయిదాలు వేస్తూ వస్తోందని ఆ పార్టీ ఇన్సైడ్ టాక్.. అంతేకాదు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, సీనియర్ మంత్రుల సిఫారసులు కూడా హైకమాండ్కు తలనొప్పిగా మారాయంట.. కొందరు కర్ణాటక సర్కార్ పెద్దలతో కూడా సిఫార్సులు చేయిస్తున్నారని సమాచారం. ఇలాంటి పరిస్థితుల్లో ఎవరి రికమండేషను పరిగణలోకి తీసుకోవాలో తెలియక హైకమాండ్ పెద్దలు అయోమయంలో పడ్డారనేది కాంగ్రెస్ సర్కిల్స్ వినిపిస్తున్న చర్చ.. విభేదాలు, అలకలు లేకుండా సాఫీగా సాగిపోతున్న సమయంలో మంత్రివర్గ విస్తరణ చేసి లేని తలనొప్పులు తెచ్చుకోవడం ఎందుకని ఢిల్లీ పెద్దలు వాయిదాల జపం చేస్తున్నారు. మరి ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడని మంత్రి పదవుల ఆశావహులు గుర్రుగా ఉన్నారంట.. మరి హైకమాండ్ ఏం చేస్తుంది, ఈ సారైనా సీఎం హస్తిన టూర్ తీపి కబురుతో ముగుస్తుందో లేదో చూడాలి.

## జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే కావలసిన గుణాలు మరియు అవలంభించాల్సిన విషయాలు

*జీవితంలో విజయాన్ని సాధించి ఉన్నత శిఖరాలను చేరుకోవాలంటే కొన్ని ముఖ్యమైన గుణాలను అభివృద్ధి చేసుకోవాలి. అలాగే కొన్ని ఆచరణల్లో పట్టు సాధించడం చాలా అవసరం. ఈ పాయింట్లు మీ వ్యక్తిగత మరియు వృత్తిపర జీవితాన్ని మెరుగుపరచడంలో సహాయపడతాయి.*

*కావలసిన ముఖ్యమైన గుణాలు:*

*1. తపన మరియు పట్టుదల (Passion and Perseverance):*
*కష్టాలను అధిగమించే తపన, ప్రాబ్లమ్స్ ఎదురైనా తక్కువచేయకుండా ప్రయత్నం చేయడమే విజయానికి పునాది.*

*2. ఆత్మవిశ్వాసం (Self-Confidence):*
*మీపై నమ్మకాన్ని కలిగి ఉండడం మీ నిర్ణయాలను బలంగా తీసుకోవడంలో కీలక పాత్ర పోషిస్తుంది.*

*3. సమయపాలన (Time Management):*
*సమయాన్ని సరిగ్గా వినియోగించుకోవడం విజయానికి దారితీస్తుంది. అప్రాధాన్యమైన పనులకు సమయం వృథా చేయకూడదు.*

*4. ప్రయత్నం (Hard Work):*
*ప్రయత్నం లేకుండా విజయాన్ని పొందడం అసంభవం. ప్రతిరోజు కృషి మీ జీవితాన్ని మెరుగుపరుస్తుంది.*

*5. సృజనాత్మకత (Creativity):*
*సరికొత్త ఆలోచనలు మరియు పరిష్కారాలు విజయానికి దారితీస్తాయి.*

*6. శ్రద్ధ మరియు నిబద్ధత (Focus and Dedication):*
*లక్ష్యంపై దృష్టిని నిలుపుకోవడం అత్యంత కీలకం.*

*అవలంభించాల్సిన విషయాలు:*

*1. సాధన చేయడంలో స్థిరత్వం (Consistency):*
*రోజువారీ ప్రణాళికలను పాటించడం విజయానికి అవసరం.*

*2. జ్ఞానాన్ని పెంపొందించుకోవడం (Continuous Learning):*
*ప్రతి రోజు కొత్త విషయాలను నేర్చుకోవడానికి తపన చూపాలి.*

*3. సహకారం (Collaboration):*
*ఇతరులతో కలిసి పనిచేయడం, వారి సహాయంతో ముందుకు సాగడం విజయానికి దోహదపడుతుంది.*

*4. ఆరోగ్యంపై దృష్టి (Focus on Health):*
*శారీరక, మానసిక ఆరోగ్యం విజయానికి ప్రధానమైన ఆస్తి.*

*5. తప్పిదాల నుండి నేర్చుకోవడం (Learning from Mistakes):*
*తప్పిదాలను తిరిగి చేయకుండా వాటి నుంచి పాఠాలు నేర్చుకోవాలి.*

*6. సకారాత్మక దృక్కోణం (Positive Attitude):*
*ఏ పరిస్థితినైనా సానుకూలంగా చూడగలగడం మీ జీవితాన్ని*



*మరింత గొప్పగా మారుస్తుంది.*

*ముగింపు:*
*విజయం ఒక లక్ష్యం కాకుండా, ఒక ప్రయాణం. మీలో ఉన్న ప్రతిభను నమ్మి, పై గుణాలు మరియు అలవాట్లను చేర్చుకుని ముందుకు సాగండి. ప్రతీ ప్రయత్నం మీకు ఒక కొత్త కోణం చూపుతుంది.*

*కార్టూన్ ఇమేజ్: ఈ ఇమేజ్‌లో చూపినట్లుగా, మన జీవిత ప్రయాణం ఒక పర్వతారోహణలా ఉంటుంది. అందులో విజయం అనేది మన శ్రమ, జ్ఞానం, పట్టుదల, మరియు నమ్మకంపై ఆధారపడి ఉంటుంది.*

Printed , Published , Edited and Owned by Rathod Raju , Printed at Jal Bhavani Printing Press (Individual EDITOR And owner of printing press ) , H.No. 2-42 , Village : Jamidi Mdl . Ichoda Dist . Adilabad . , State : Telangana , Pin code - 504 307 ( T.S. ) , RNI Reg.: TELTEL/2021/83468 EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : rhdaily.in@gmail.com .web : www.republichindustan.com


Follow
రిపబ్లిక్ హిందుస్థాన్ తెలుగు దినపత్రిక
శనివారం | హైదరాబాద్
14.12.2024
www.republichindustan.in


# పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ద్వారా నెలకు రూ.9,250 పొందండి




పోస్టాఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ ద్వారా నెలనెలా స్థిరమైన ఆదాయం పొందవచ్చు. దీని కింద ఒక వ్యక్తి / భార్యాభర్తలిద్దరూ ఖాతా తెరవవచ్చు. సింగిల్ ఖాతాలో గరిష్టంగా రూ.9 లక్షల వరకు, జాయింట్ ఖాతాలో రూ.15 లక్షల వరకు డిపాజిట్ చేయవచ్చు. ప్రతి నెలా డిపాజిట్‌పై 7.4% వడ్డీ లభిస్తుంది. ఉదాహరణకు: రూ.15 లక్షలు జమ చేస్తే నెలవారీ రూ.9,250 వడ్డీ రాబడిగా పొందవచ్చు. ఐదేళ్లలో మొత్తం రూ.5.55 లక్షల వరకు కేవలం వడ్డీ రూపంలోనే సంపాదించవచ్చు.



సిరియా అంతర్యుద్ధం 2011లో ప్రారంభమై, ఇప్పటికీ కొనసాగుతున్న ఒక సంక్లిష్టమైన మరియు విధ్వంసకరమైన సంఘర్షణ. ఈ యుద్ధం సిరియాలోని రాజకీయ, సామాజిక, ఆర్థిక వ్యవస్థలను తీవ్రంగా ప్రభావితం చేసింది. అదేవిధంగా, అనేక అంతర్జాతీయ దేశాలు మరియు సంస్థలు ఈ సంఘర్షణలో ప్రత్యక్ష లేదా పరోక్షంగా పాల్గొన్నాయి.

యుద్ధం ప్రారంభం 2011లో అరబ్ స్ప్రింగ్ ఉద్యమాల ప్రభావంతో, సిరియాలో ప్రజలు అధ్యక్షుడు బషర్ అల్-అసద్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాంతియుత ప్రదర్శనలు ప్రారంభించారు. ఈ ప్రదర్శనలను ప్రభుత్వం బలప్రయోగంతో అణచివేయడానికి ప్రయత్నించడంతో, సంఘర్షణలు మరింత తీవ్రమయ్యాయి. దీంతో, దేశవ్యాప్తంగా వివిధ తిరుగుబాటు గ్రూపులు ఏర్పడి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా సాయుధ పోరాటం ప్రారంభించాయి.

**అంతర్జాతీయ జోక్యం**

సిరియా అంతర్యుద్ధంలో అనేక దేశాలు మరియు సంస్థలు వివిధ కారణాలతో జోక్యం చేసుకున్నాయి:
రష్యా: సిరియా ప్రభుత్వానికి ప్రధాన మద్దతుదారు. రష్యా సైనిక సహాయం, ఆయుధాలు, మరియు వాయు దాడుల ద్వారా ప్రభుత్వ బలగాలను సమర్థించింది.

ఇరాన్: సిరియా ప్రభుత్వానికి మద్దతుగా, ఇరాన్ తన సైనిక సలహాదారులను మరియు హిజ్బుల్లా వంటి మిత్ర బలగాలను పంపింది.

**అమెరికా:** తిరుగుబాటు గ్రూపులకు మద్దతుగా, అమెరికా కొన్ని గ్రూపులకు శిక్షణ మరియు ఆయుధ సహాయం అందించింది. అదేవిధంగా, ఇస్లామిక్ స్టేట్ (ఐఎస్) వంటి ఉగ్రవాద సంస్థలను లక్ష్యంగా చేసుకుని వాయు దాడులు నిర్వహించింది.

**టర్కీ:** సరిహద్దు భద్రత మరియు కుర్దిష్ బలగాల ప్రభావం కారణంగా, టర్కీ సిరియాలో సైనిక చర్యలు చేపట్టింది. అదేవిధంగా, కొన్ని తిరుగుబాటు గ్రూపులకు మద్దతు అందించింది.

సౌదీ అరేబియా మరియు కతార్: కొన్ని సున్నీ తిరుగుబాటు గ్రూపులకు ఆర్థిక మరియు సైనిక సహాయం అందించాయి.

మానవీయ ప్రభావం సిరియా యుద్ధం కారణంగా: లక్షల మంది ప్రాణాలు కోల్పోయారు. కోట్లాది మంది దేశం విడిచి శరణార్థులుగా ఇతర దేశాలకు వెళ్లారు. దేశంలో మౌలిక వసతులు, ఆరోగ్య వ్యవస్థ, విద్యా సంస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

**ప్రస్తుత పరిస్థితి**

యుద్ధం ఇప్పటికీ కొనసాగుతున్నప్పటికీ, సిరియా ప్రభుత్వం దేశంలోని ప్రధాన ప్రాంతాలను తిరిగి స్వాధీనం చేసుకుంది. అయితే, కొన్ని ప్రాంతాలు ఇంకా తిరుగుబాటు గ్రూపులు, కుర్దిష్ బలగాలు, మరియు ఇతర ఉగ్రవాద సంస్థల నియంత్రణలో ఉన్నాయి. అంతర్జాతీయ సమాజం సిరియాలో శాంతి స్థాపన కోసం ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ, పరిస్థితి ఇంకా అనిశ్చితిలోనే ఉంది.

సిరియా యుద్ధం ఒక సంక్లిష్టమైన సంఘర్షణ, ఇందులో అనేక అంతర్గత మరియు బాహ్య కారకాలు ఉన్నాయి. శాంతి స్థాపన కోసం సమగ్ర మరియు సహకారపూర్వక ప్రయత్నాలు అవసరమైనవి.



# నేటి రాశి ఫలాలు 1-12-2024

**మేష రాశి (Aries):**




మీరు సమయస్ఫూర్తి, అర్థంచేసుకోవడం లతో కూడిన ఓర్పును వహిస్తే, మీకు విజయాలు సాధ్యమవుతాయి. ఆర్థిక విషయాల్లో జాగ్రత్తగా ఉండండి.

**వృషభ రాశి (Taurus):**




రిలాక్స్ అయి మంచి మూడ్ లో ఉంటారు. ఆర్థిక ప్రయోజన ఆలోచనలు సానుకూలంగా ఉంటాయి.

**మిథున రాశి (Gemini):**




మీకు కావాలనుకున్న విధంగా చాలావరకు నెరవేరడంతో, రోజంతా నవ్వులను మెరిపించగలరు.

**కర్కాటక రాశి (Cancer):**





మీ మనసును ప్రేమ, ఆకాంక్ష, విశ్వాసం, సానుభూతి, ఆశావాదం మరియు వినయవిధేయతలు నింపుతాయి.

**సింహ రాశి (Leo):**




సాయంత్రం మిమ్మల్ని టెన్షన్ పెట్టేలాగ మిశ్రమ భావోద్వేగాలను కలిగిస్తుంది. శాంతంగా ఉండండి

**కన్య రాశి (Virgo):**




క్షణికావేశంతో ఏదోఒక నిర్ణయం తీసుకోకండి. అది మీ సంతానానికి హాని కలిగించవచ్చు

**తుల రాశి (Libra):**




సమయస్ఫూర్తి, అర్థంచేసుకోవడం లతో కూడిన ఓర్పును వహిస్తే, మీకు విజయాలు సాధ్యమవుతాయి.

**వృశ్చిక రాశి (Scorpio):**




గర్భవతులకు అంతగా మంచి రోజు కాదు. జాగ్రత్తగా ఉండండి.

**ధనుస్సు రాశి (Sagittarius):**




త్రాగుడు అలవాటు మానడానికి ఇవాళ చాలా శుభదినం. ఆరోగ్యంపై దృష్టి పెట్టండి.

**మకర రాశి (Capricorn):**




ఇంటివద్ద టెన్షన్ మిమ్మల్ని కోపానికి గురిచేస్తుంది. దానిని అణచుకోండి.

**కుంభ రాశి (Aquarius):**




జీవితాన్ని అనుభవించడానికి మీ ఆకాంక్షలను చెక్ చేసుకోండి. భౌతికంగా, మానసికంగా శక్తివంతంగా ఉండండి.

**మీన రాశి (Pisces):**




మీకేది ఉత్తమమైనదో మీకుమాత్రమే తెలుసును. ధైర్యంగా ఉండండి.

Printed , Published , Edited and Owned by Rathod Raju , Printed at Jal Bhavani Printing Press (Individual EDITOR And owner of printing press ) , H.No. 2-42 , Village : Jamidi Mdi . Ichoda Dist . Adilabad . , State : Telangana , Pin code - 504 307 ( T.S. ) , RNI Reg.: TELTEL/2021/83468 EDITOR : RATHOD RAJU , Contact Numbers : 9908940762 , 8985614333 . Email : rhdaily.in@gmail.com .web : www.republichindustan.com